క్లుప్తంగా

జగన్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ లక్ష్మణరావు

సింధియా : జీవీఎంసీ 62వ వార్డు పరిధి టీడీపీ కాలనీ నాయకులతో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు గురువారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకే అందేటట్టు చేశారన్నారు. నవరత్నాలు ద్వారా రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరిగిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు భీశెట్టి గణేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

ఐదేళ్లలో చేసిన అభివృద్ధికి ఓటెయ్యండి



ప్రచారం నిర్వహిస్తున్న శ్రీధర్, బీఎస్.కృష్ణ

విశాఖ విద్య: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆడారి ఆనంద్ కుమార్, బొత్స ఝాన్సీలకు ఓటు వేయాలని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.కృష్ణ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని 52వ వార్డు శాంతినగర్‌లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్ కుమార్, ఎంపీగా బొత్స ఝాన్సీలను గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో 52వ వార్డు పార్టీ నాయకుడు జియ్యాని మారుతీ, జీ. రామకృష్ణ, శ్రీదేవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ హవాను ఆపేదెవరు



శ్రీరామ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: పశ్చిమ నియోజకవర్గంలో ఫ్యాన్ హవాను ఆపేదెవరని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. 92వ వార్డు ఇందిరానగర్‌లో, శ్రీరామ్‌నగర్‌లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు నేత గొర్లె అప్పలస్వామి నాయుడు, గెదెల మురళీ కృష్ణ, బూత్ కమిటీ సభ్యులు కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమంతో 'ఉక్కు' పరిరక్షణ

అగనంపూడి: ప్రజా ఉద్యమాలతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, శ్రీనివాసరావు అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెంలో 1169వ రోజు రిలే దీక్షా శిబిరంలో వారు మాట్లాడారు. కొన్ని ప్రధాన రాజకీయ పార్టీలు విశాఖ ఉక్కు పరిరక్షణ విషయంలో సవతి ప్రేమ ఒలకబోస్తున్నాయన్నారు. కేంద్రానికి కొమ్ము కాస్తుండడం వల్లే విశాఖ ఉక్కుకు ఈ దుస్థితి కలిగిందని ఆరోపించారు. సొంత గనులు కేటాయించడం ద్వారా స్టీల్‌ప్లాంట్‌కు పూర్వ వైభవం వస్తుందన్నారు.



ప్రచారానికి తరలివచ్చిన పార్టీ శ్రేణులు



ఆడారి విజయం కోరుతూ ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు

జగనన్నే మా బ్రాండ్

- మెజార్టీపైనే నా దృష్టి
- ఎన్నికల అనంతరం సైకిల్, గ్లాసు మటాష్
- నమ్మిన ప్రజలే జగన్‌ను మళ్లీ సీఎంను చేస్తారు
- ప్రచారంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్



ఆడారికి తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్న మహిళ



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : వార్ వన్ సైడే..ఇది ఫిక్స్..కూటమి అభ్యర్థులు గుంపుగా వస్తున్నా వారిని పట్టించుకోనవసరం లేదని..వైఎస్సార్‌సీపీ విజయాన్ని ప్రజలు ఎప్పుడో నిర్ణయించారని పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 59వ వార్డు హిమచల్‌నగర్ నుంచి ప్రచార రథంపై ఆయన ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచారం సాగింది. హిమచల్‌నగర్‌లోని గ్రామదేవత నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. హిమచల్ నగర్, గంగానగర్, గణపతినగర్, ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీ, ములగాడ హౌసింగ్‌కాలనీ తదితర ప్రాంతాలో రోడ్ షో ద్వారా ప్రచారాన్ని చేపట్టారు. అడుగడుగునా ప్రజలు ఆడారికి బ్రహ్మరథం పట్టారు. హారతులిచ్చి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వారధి జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు నీరజనం పడుతున్నారన్నారు. ఆయన నిర్వహించిన మనమంతా సిద్ధం బస్సుయాత్రకు వచ్చిన స్పందనే ఉదాహరణ అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన నిర్వహిస్తున్న ప్రచార సభలకు జనం ఎక్కడా కనిపించడం లేదని పేర్కొన్నారు. వారిలో ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఓటర్లకు తాయిలాల ఎర వేస్తున్నారని విమర్శించారు. డబ్బు, ఆభరణాలు పంపిణీ చేస్తూ ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. జగన్ మా బ్రాండ్ అని, ఆ బ్రాండ్ పేరుతోనే ఓట్లు అభ్యర్థిస్తున్నామని చెప్పారు. విశాఖలో అన్ని స్థానాలతో పాటు పశ్చిమలో తాను అధిక మెజార్టీతో గెలవబోతున్నట్టు తెలిపారు.

నమ్మినవాళ్లకు న్యాయం చేయడమే తెలుసు

నమ్మిన ప్రజలకు న్యాయం చెయ్యడమే తనకు తెలుసునని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. ప్రజలు, కార్యకర్తలు నా బంధువులన్నారు. కష్టంలో ఉన్నారంటే పార్టీలకతీతంగా సాయం చేసే గుణం తన తండ్రి నుంచే అలవడిందన్నారు. టీడీపీ నేత గణబాబు మాదిరి మోసం చేయడం తెలియదన్నారు. గత ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చిన గణబాబు..గెలిచిన తరువాత ప్రజల కష్టాలను గాలికి వదిలేశారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ఆయన ఇంటికే పరిమితమయ్యారని ఆరోపించారు. ప్రజలు వచ్చినా కనీసం ఆయన ఇంటి గేటు కూడా తెరవలేదని విమర్శించారు. ఇటువంటి నేతలకు ఓటు వేయడం వృథా అని స్పష్టం చేశారు. మీకు అండగా..మీ కష్టాలు తెలుసుకుని సాయం చేసే నేతలను ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందని సూచించారు. తాను ప్రజల మనిషినని, మీ అందరివాడని, ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

ఎన్నికల తరువాత బాబు, పవన్ తెలంగాణకే పరిమితం

ఎన్నికల అనంతరం జగన్ ప్రభంజనం ముందు టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఏపీని వీడి తెలంగాణ పారిపోవడం ఖాయమని ఆడారి ఆనంద్ అన్నారు. ఆయన మాట్లాడుతున్నంతసేపు కార్యకర్తలు, ప్రజలు చప్పట్లతో ఉత్సాహపరిచారు. జ్వరం వస్తే హైదరాబాద్ పారిపోయే పవన్ కల్యాణ్‌ను పిఠాపురంలో ప్రజలు నమ్మడం లేదన్నారు. నమ్మిన ప్రజల కోసం ఎంతటి కష్టమైన జగన్ భరిస్తారని, తనను నమ్మిన ప్రజల మోముల్లో చిరునవ్వులు చూడాలన్నదే జగన్ సంకల్పమని ఆడారి ఆనంద్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రచారంలో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ యాదవ్, ఇండ్రస్టియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్ యాదవ్, వార్డు పార్టీ అధ్యక్షుడు రేవల్ల సత్యనారాయణ, పార్టీ పశ్చిమ ఎన్నికల పరిశీలకులు పీలా ఉమారాణి, పేడాడ రమణికుమారి, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, క్లస్టర్-2 అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, అమరావతి, కర్రి లక్ష్మి, నర్సింగ్‌యాదవ్ పాల్గొన్నారు.



పారిశ్రామిక ప్రాంతంలో పర్యటిస్తున్న ఆడారి

వైఎస్సార్‌సీపీదే విజయం



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్ కుమార్

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: పశ్చిమలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని ఆ పార్టీ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పిలుపునిచ్చారు. అందుకు ప్రతి కార్యకర్తా సమష్టిగా కృషి చేయాలన్నారు. గురువారం గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో 91,92 వార్డుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుకున్నవారంతా మన వెంటే ఉన్నారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చూసి అంతా ఓటియ్యాలన్నారు. అబద్ధాలు చెబుతూ మోసం చేసేందుకు టీడీపీ కూటమి వస్తోందని, వారిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని అన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని ప్రతీ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే విధంగా పని చేయాలన్నారు. జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 91, 92 వార్డుల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ ర్యాలీ కుమారి కల్యాణ మండపం నుంచి ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు ఎస్‌ఏ రెహ్మాన్, పేడడ రమణి కుమారి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీ కృష్ణ, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

57వ వార్డులో ఆడారి సతీమణి మాలతి ప్రచారం



పార్టీలో చేరిన వారితో కార్పొరేటర్ ముర్రు వాణి, ఆడారి సతీమణి మాలతి

కంచరపాలెం: జీవీఎంసీ 57వ వార్డు ఐటీఐ జంక్షన్ పరిధి భవానిగార్డెన్స్‌లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ల విజయం కోరుతూ గురువారం వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి ఆధ్వర్యంలో ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి, వైసీపీ నేత సుజాత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది మహిళలు పార్టీలో చేరారు. వీరికి ఆడారి మాలతి, కార్పొరేటర్ ముర్రు వాణి పార్టీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు.

62వ వార్డులో విస్తృత ప్రచారం

సింధియా : జీవీఎంసీ 62వ వార్డు పరిధి ప్రకాష్ నగర్‌లో పోలింగ్‌బూత్ నెంబర్ 130 పరిధిలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు భీశెట్టి గణేష్ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ కన్వీనర్లు గడప గడపకు వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేయాలని కోరారు. కార్యక్రమంలో పోలింగ్ బూత్ కన్వీనర్లు జి.కామేశ్వరరావు, బూత్ సభ్యులు జి.శ్రీనివాసరావు, ఎస్.లక్ష్మి, ఎస్.వాసు, పి.నీలిమ, వైవీఎల్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



62వ వార్డు ప్రకాష్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పోలింగ్ బూత్ కన్వీనర్లు

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వవార్డు బుచ్చిరాజుపాలెం ఏపీఎస్ఈబీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీషిర్డీసాయి ధ్యాన మందిరంలో గురువారం బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో అభిషేకం జరిపించి, ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులకు బాబావారి దర్శనం కల్పించారు. సాయంత్రం ప్రత్యేక మంత్ర పుష్పం పూజలు,ప్రత్యేక హారతులు ఇచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు విల్లా సత్యనారాయణ రావు, కోశాధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.



హారతివేడుకలో పాల్గొన్న భక్తులు

ఘనంగా ముత్యమాంబ మారువారం పండగ



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కంచరపాలెం: గవర కంచరపాలెం ఆరాధ్య దైవం ముత్యమాంబ అమ్మవారి మారువారం పండగను గ్రామాభ్యుదయ సంఘం గ్రామాధ్యక్ష, కార్యదర్శులు దాడి సూర్యఅప్పారావు, మళ్ల శంకరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుంచే అమ్మవారి దర్శించుకున్నారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం జరిగిన వేడుకల్లో పుట్టబంగారం నుంచి అమ్మవారి ప్రతిమలను ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకొచ్చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో భీశెట్టి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, పాలమరశెట్టి ఉమారమేష్, దాడి వెంకటరావు, కాళ్ల శ్రీనివాసరావు, పెంటకోట నర్సింగరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలతో వలంటీర్లు

సింధియా: ప్రజలకు సేవ చేస్తుంటే తమపై ప్రతిపక్షాలు నిందలు వేసి అసత్య ప్రచారాలను చేస్తున్నారని వలంటీర్లు ఆవేదన చేందారు. గురువారం జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీ-1 సచివాల యం పరిధిలోని వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. తమ రాజీనామా పత్రాసలు జోనల్ కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను నిస్వార్థంగా ప్రజలకు అందిస్తుంటే చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులు నిందలు వేస్తున్నారని, పెన్షన్లు ఇవ్వకుండా తమను అడ్డుకోవడం చాలా బాధాకరమన్నారు. అందుకే రాజీనామాలు చేశామన్నారు.

పుట్టింటికి వచ్చినంత ఆనందంగా ఉంది

- ఎన్నికల ప్రచారంలో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ
- పశ్చిమలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామంటూ పిలుపు



మాట్లాడుతున్న బొత్స ఝాన్సీ. చిత్రంలో ఆడారి అనంద్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గురువులు

మల్కాపురం: మీ ప్రాంతంలో పర్యటిస్తుంటే పుట్టింటికి వచ్చినంత ఆనందంగా ఉందని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. జీవీఎంసీ 59వ వార్డు హిమచల్‌నగర్ నుంచి గంగానగర్, గణపతినగర్, ములగాడ హౌసింగ్‌కాలనీ, చైతన్యనగర్ వరకు గురువారం రాత్రి ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఓ శక్తి అని..ఆయనను చూసి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ గజగజలాడుతున్నారన్నారు. ఓట్లు అడగడానికి వచ్చే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గణబాబును నిలదీయాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లు ఎమ్మెల్యే ఉండి ఏం చేశారో చెప్పిన తరువాతే ప్రచారానికి అనుమతి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేసి విజయం సాధించేందుకు కుట్రలు చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలన్నారు. వచ్చేది జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనన్నారు. విశాఖలో ఈసారి క్లీన్‌స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, పశ్చిమ ఎన్నికల పరిశీలికులు పీలా ఉమారాణి, పేడాడ రమణి కుమారి, వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ తదితరులు ప్రసంగించారు.

'పశ్చిమ'లో 7 నామినేషన్ల దాఖలు

కంచరపాలెం: విశాఖ పశ్చిమ నియోజకవర్గం-24 జ్ఞానాపురం జోన్-5 జోనల్ కార్యాలయం ఎన్నికల విభాగంలో గురువారం చివరి రోజు ఏడు నామినేషన్లు దాఖలైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్‌వో) హుస్సేన్ సాహెబ్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా పెదిరెడ్ల నానాజీ, వి. కిరణ్‌కుమార్, కొయిలాడ వరప్రసాద్, కొయిలా వెంకటలక్ష్మి, ఎల్.సురేష్‌బాబు , భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి కోటేశ్వరరావు , జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి మండపాటి శ్రీనివాసరాజు, నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 19 మంది అభ్యర్థులు, 30 నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.



స్వతంత్ర అభ్యర్థి వెంకటలక్ష్మి నామినేషన్ పత్రాలను స్వీకరిస్తున్న ఆర్‌వో హుస్సేన్ సాహెబ్

మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మలేరియా అధికారి రవికుమార్

మల్కాపురం: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా 61వ వార్డు మల్కాపురం వీధులలో మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రతలపై గురువారం ర్యాలీ నిర్వహించారు. మలేరియా విభాగ అధికారి డి.రవికుమార్ మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

చలివేంద్రం.. ఓటు నినాదం

- చలివేంద్రాల వద్ద ఓటు విలువ చాటేలా ప్రత్యేక బోర్డులు
- పశ్చిమలో ఓటింగ్ శాతం పెంచడమే ధ్యేయం
- అధికారుల వినూత్న ప్రచారం



ఓటు విలువ చాటిచెప్పే నినాదం



చలివేంద్రం వద్ద నీటిని తాగుతున్న విద్యార్థినులు

విశాఖ విద్య: సాధారణ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటమే లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో కార్యక్రమాలు చేపడుతున్నారు. వేసవి దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు నగరంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయగా, వీటిపై అమర్చిన ఓటరు చైతన్య బోర్డులు ప్రస్తుతం అందరికీ ఆలోచింపజేస్తున్నాయి.

ఓటే వజ్రాయుధం

పశ్చిమ నియోజకవర్గంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలను ఎక్కువ మంది వినియోగించుకుంటున్నందున ఇక్కడ అవగాహన కల్పించేలా ఏర్పాటు చేస్తే బాగుంటుందని అధికారులు భావించారు. కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున సూచనలకు అనుగుణంగా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హుస్సేన్ సాహెబ్ ప్రత్యేక చొరవ తీసుకొని జీవీఎంసీ అధికారుల సమన్వయంతో చలివేంద్రాల వద్ద ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయించా రు. 'మానవాళికి నీరే ప్రాణం-ప్రజాస్వామ్యానికి ఓటే ప్రాణం', ఓట్ ఫర్ ఫ్యూచర్ అనే నినాదాలతో అందరికీ కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేశారు.

పశ్చిమలో మూడు బృందాలు

2019 ఎన్నికల్లో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 66.25 పోలింగ్ శాతం నమోదైంది. అయితే పశ్చిమ నియోజకవర్గంలో మాత్రం జిల్లా సగటు కంటే తక్కువగా 58.19 శాతం పోలైంది. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల కంటే పశ్చిమంలోనే పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. అందుకే ఈసారి నియోజకవర్గంపై అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టారు. కలెక్టర్ మల్లికార్జున సూచనల మేరకు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్)కు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కే.రామారావు పర్యవేక్షణలో నియోజకవర్గానికి ప్రత్యేకంగా మూడు బృందాలను ఏర్పాటు చేశారు. రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో కూడిన ఒక్కో టీమ్‌లో ఏడుగురు సభ్యులు ఉంటారు. వీరంతా జనసంచారం ఉన్న ప్రదేశాలు, అదేవిధంగా పోలింగ్ స్టేషన్లలో ఓటరు చైతన్యకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.